ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 1-06-2025 పేజీలు : 6

# అమ్మో.. జూన్

ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం

ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల్లో ఫీజుల మోత

మోత్కూరు:ఎండల వేడి తగ్గి వాతావరణం చల్లబడుతుండగా, విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు జూన్ 'ఫీవర్' మొదలైంది. వేసవి సెలవులు ముగి సి మరో 12 రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. పిల్లల చదువులు, పంటల సాగు ఖర్చు తలుచుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులకు కంటిమీద కునుకు కరువవుతోంది. పాఠశాలలు, కళాశాలల్లో డొనేషన్లు, వార్షిక ఫీజులు, హాస్టల్ ఫీజులు మొదలు యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బస్సు చార్జీలు తదితర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ప్రైవేట్ విద్యారంగంపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఏటా ఫీజులు, రవాణా, ఇతర ఖర్చులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ ఉచితంగా ఇస్తున్నా, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా నాణ్యమైన బోధన లభించదేమోనన్న అనుమానంతో తల్లిదండ్రులు ఆ వైపు వెళ్లకుండా అప్పు చేసైనా సరే ప్రైవేట్ విద్య వైపే మొగ్గు చూపుతున్నారు. మరో 12 రోజుల్లో వేసవి సెలవులు ముగిసి విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో అడ్మిషన్ల సందడి మొదలైంది. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఖర్చుల ఆందోళన మొదలైంది. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతున్నది. గ్రామీణ ప్రాంతా ల పాఠశాలల్లో నర్సరీ నుంచి పదో తరగతి వర కు ఆయా పాఠశాల, చదివే తరగతిని బట్టి రూ.15,000 నుంచి రూ.50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, బస్సు చార్జీలు అంటూ అదనంగా మోతమోగిస్తున్నారు.







2 లో..

## గందరగోళంగా రాజీవ్ యువ వికాసం

పొంతన లేని సమాధానం చెబుతున్న అధికారులు

## జూన్ 6నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.



3 లో..

## ముప్పిడి యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి న నాయకులు లేతాకుల రంగారెడ్డి.

**రాయపర్తి మే 31 ప్రజా జ్యోతి:**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముప్పిడి పెద్ద సంజీవ, సంపత్ తండ్రి ముప్పిడి యాదగిరి అనారోగ్యంతో మరణించగా



వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ వెంకన్న, పిట్టల వెంకటయ్య, ముప్పిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోరు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

**భీమదేవరపల్లి మే 31 ప్రజా జ్యోతి....**
చంటయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తకొండ దేవస్థానం వద్ద కొద్దిరోజులుగా బోరు చెడిపోవడంతో స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంతుల నరేందర్ ఆధ్వర్యంలో మరమ్మతులు నిర్వహించారు. శనివారం మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో



తీవ్ర నీటి ఎద్దడి కారణంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతుల నరేందర్ ముందుండి బోరును మరమ్మతులు చేయించాడు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ ,సిబ్బంది బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణాలు పెరిగితేనే వైద్యం అందుతుంది: డా"రాజ్ కుమార్ జాదవ్



**గార్ల, మే 31(ప్రజా జ్యోతి):**
గార్ల మండల పరిధిలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గార్ల ఎంపీడీవో, ఎమ్మార్వో , స్పెషల్ ఆఫీసర్ మహబూబ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలంటే ప్రభుత్వ ఆసుపత్రి ప్రమాణాలు మెరుగుపడాలని, ఆసుపత్రి అభివృద్ధి మరియు ఇతర ఆసుపత్రి అవసరాలు, రోగుల అవసరాల నిమిత్తం హాస్పిటల్ అభివృద్ధి సమీక్షా సమావేశంలో పలు తీర్మానాలు చేసి ఆమోదించటం జరిగింది.ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ హాస్పిటల్ అన్ని విధాలుగా అభివృద్ధి జరిగితేనే రోగులకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు, రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవగాహనతో పాటు నిత్యం నాణ్యమైన వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని, దానికి తగు జాగ్రత్తలు ఇప్పటినుండే తీసుకోవాలని, మరియు అన్ని విభాగాల అధికారులు ప్రజలకు ఆరోగ్య విషయంలో అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మంగమ్మ, ఎమ్మార్వో శారద, ముల్కనూర్ వైద్య అధికారి డా.శివ కుమార్ రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శ్రీరామ్ నాయక్,యుడిసి కుమార్, శ్రీహరి, విజయలక్ష్మి ,ఫార్మాసిస్ శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అనిత , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించండి : వడ్లమూడి దుర్గాప్రసాద్

**- మంత్రి శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**సానుకూలం గా స్పందించిన మంత్రి, ఎమ్మెల్యే -గార్ల మండలం,మండల నాయకులు అంటే వ్యక్తిగతంగా అభిమానం అని చెప్పిన మంత్రి**

**- తప్పకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తా అని హామీ**

**గార్ల,మే 31(ప్రజా జ్యోతి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో తెలంగాణ రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి గార్ల మండలంలో ఉన్న సమస్యలను,గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ ,మండల కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతు సోదరులు, కార్యకర్తలు కలిసి రాంపురం పాఖాల యేరు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణానికి నిధులు కేటాయించాలని వర్షాకాలంలో జూన్ నుంచి అక్టోబర్ వరకు నిత్యం నీరు ప్రవహించడం వలన ఆ ప్రాంత ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు, వైద్యం నిమిత్తం,రోజు వారీ పనులకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎంతోమంది ఫాఖాల యేరు నీటి ప్రవాహములో కొట్టుకుపోయి చాలా మంది మరణించారు, మున్నేరు వద్ద చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి కాలువల ద్వారా గార్ల మండలంలో ఉన్న ప్రతి ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలని అదేవిధంగా క్రీడా మైదానానికి స్థలాన్ని కూడా కేటాయించాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గార్ల మండలం అన్న గార్ల నాయకుల అంటే నాకు వ్యక్తిగతంగా అభిమానం ఉన్నది తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్,బట్టు నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు,మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు,గార్ల సొసైటీ డైరెక్టర్ శ్రీలం శెట్టి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సైదయ్య,జాస్తి సత్యనారాయణ, కీసర మోహన్ రెడ్డి,సంజీవరెడ్డి,రాంసింగ్,పాల్తీయ కిషన్,రవి, గార్ల మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ,వెంకరెడ్డి ,సాగర్ బాబు,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పళ్ళ నరసయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్ ,చాంద్ మాల్, కట్ల శీను, షైక్ యాకూబ్ పాషా, లెనిన్, మోయిన్, మోతిలాల్ ,సురేష్ భద్రాద్రి ,రామ్ సింగ్, జాటోత్ రవి, నాగరాజు, వెంకయ్య ,సురేష్, కడియం వెంకన్న ,ఎల్లంకి సాయి , లింగాల నాగేశ్వరరావు ,షబీర్, అఫ్జల్ ,విజయ్, పాషా,మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళంగా రాజీవ్ యువ వికాసం

## పొంతన లేని సమాధానం చెబుతున్న అధికారులు

**శాయంపేట మే 31 ప్రజా జ్యోతి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గందరగోళానికి దారి తీస్తోంది. లబ్ధిదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిట్లకు అనుకూలంగా ఆన్లైన్లో పేరును నమోదు చేసుకున్నారు. అయితే అన్ని యూనిట్లకు ప్రభుత్వం ఒకేసారి లబ్ధిదారులకు నియామక పత్రాలు అందించి ఆదుకుంటుందని భావించారు. లబ్ధిదారుల ఆశలకు ప్రభుత్వం నీరుగార్చినట్లుగా చేసింది. ముందుగా 50 వేల రూ, యూనిట్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను స్థానిక ఎమ్మెల్యే సూచించినట్లు తెలుస్తోంది. అందులో మండలానికి కేటాయించిన యూనిట్లలో తక్కువ సంఖ్యలో నమోదు చేసుకోవడంతో ఎక్కువ యూనిట్ పథకానికి అప్లై చేసుకున్న లబ్ధిదారుల నుండి 50 వేల రూ, యూనిట్లకు ఫార్వర్డ్ చేయించారు. అయితే దీనికి బ్యాంకు నుండి ఎలాంటి కాన్సెంట్ లెటర్ అవసరం లేదు. దీనికి సంబంధించిన లిస్టు తయారుచేసి ఎమ్మెల్యే ఆఫీసుకు సంతకం కోసం పంపించారు. అయితే లక్ష లోపు అప్లై చేసుకున్న లబ్ధిదారుల లిస్టు తయారుచేసి పంపించాలని మళ్లీ అధికారులను ఆదేశించడంతో హడావుడిగా ఆయా కులాలలో ఉన్న లబ్ధిదారుల లిస్టును తయారు చేసినట్లు తెలుస్తోంది. అసలు మండలానికి ఎన్ని యూనిట్లు కేటాయించారో ఓ అధికారిని వివరణ కోరగా 50 వేల రూ, యూనిట్లు మండలానికి బీసీలకు సంబంధించి 150 కేటాయించినట్లు తెలిపారు. ఆ యూనిట్లకు 99 మంది లబ్ధిదారులు మాత్రమే ఆన్లైన్లో అప్లై చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీలకు సంబంధించి 41 యూనిట్లు కేటాయించగా అందులో 33 మంది మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇంకా 8 యూనిట్లు మిగిలి ఉన్నట్లు తెలిపారు. ఎస్టి విభాగంలో 22 యూనిట్లు కేటాయించగా ఎవరు దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. అదేవిధంగా ఈ బీసీ విభాగంలో 31 యూనిట్లు కేటాయించగా అందులో కూడా ఎవరు దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. ముస్లిం మైనార్టీ విభాగంలో రెండు యూనిట్లు కేటాయించగా 3 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మిగిలి ఉన్న యూనిట్లకు లబ్ధిదారులతో మాట్లాడి 50వేల రూ, యూనిట్లకు ఫార్వర్డ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బీసీ కులాలకు సంబంధించిన లక్షలోపు యూనిట్లు మండలానికి 78 కేటాయించినట్లు తెలిపారు. అందులో 27 మాత్రమే ఆన్లైన్ లో దరఖాసు _ వచ్చినట్లు తెలిపారు.51 యూనిట్లు మిగిలి ఉన్నట్టు తెలిపారు. ఎస్సీ విభాగంలో




68 యూనిట్లు కేటాయించగా 2 మాత్రమే దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. 66 యూనిట్లు మిగిలి ఉన్నట్టు తెలిపారు. ఎస్ టి విభాగంలో 12 యూనిట్లు కేటాయించగా 3 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు తెలిపారు. 9 యూనిట్లు మిగిలినట్లు తెలిపారు. ఈ బీసీ విభాగంలో 16 యూనిట్లు కేటాయించగా ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. 15 యూనిట్లు మిగిలి ఉన్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీ విభాగంలో రెండు యూనిట్లు కేటాయించగా 2 ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. రెండు లక్షల యూనిట్లలో బీసీలకు 78 కేటాయించినట్లు తెలిపారు. ఈ బీసీలకు 16 కేటాయించినట్లు చెప్పారు. రెండు లక్షల యూనిట్లలో ఎస్సీలకు 52 కేటాయించినట్లు తెలిపారు. ఇందులో లక్ష నుండి రెండు లక్షల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2 నుంచి 3 లక్షల యూనిట్లు 21 మందికి ఇవ్వనున్నట్లు తెలిపారు. 3 నుంచి 4 లక్షల యూనిట్లను 28 మందికి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎస్ టి వి భాగంలో 2 లక్షల పథకంలో లక్ష నుండి 2 లక్షల వరకు 10 మందికి ఇవ్వనున్నట్లు తెలిపారు 2 నుంచి 4 లక్షల వరకు ఆరుగురికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీ విభాగంలో లక్ష నుంచి 2 లక్షల వరకు ఇద్దరికీ ఇవ్వనున్నట్లు తెలిపారు రెండు నుంచి 4 లక్షల వరకు నలుగురికి ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రిస్టియన్ మైనారిటీ కి బడ్జెట్ కేటాయించలేదని స్పష్టం చేశారు. అయితే మండల%శీ% మొత్తం 1265 దరఖాస్తులు వచ్చినట్లు అధికారి తెలిపారు. ఏ విభాగంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో చెప్పడం కష్టంగా ఉందని తెలిపారు. 50వేల రూ, యూనిట్లకు, లక్ష లోపు యూనిట్లకు కొంతమంది లబ్ధిదారులు మార్పిడి చేసుకున్నట్లు తెలిపారు. దీంతో తక్కువ సమయం ఉన్నందువల్ల సరియైన లబ్ధిదారుల సంఖ్యను చెప్పడం కష్టంగా ఉందని అధికారి తెలిపారు. అయితే ఎంపిక చేసిన యూనిట్లకు జూన్ 2వ తేదీన నియామక పత్రాలు అందజేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ-అధ్యక్షులు రవీందర్ రెడ్డి.**

**రాయపర్తి, మే 31, ప్రజా జ్యోతిః**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం తొర్రూర్ లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలి అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్ర%శీ% లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తొర్రూర్ పట్టణంలో హనుమాండ్ల రాజేందర్ రెడ్డి- ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హాజరా హాస్పిటల్ యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరం కోసం మండల స్థాయి సమీక్ష సమావేశం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూనియోజకవర్గ ప్రజలందరూ తొర్రూర్ పట్టణంలో హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని,నిష్ణాతులైన వైద్యులచే నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక



రుగ్మతలకు సైతం మందులు అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మను కృష్ణారెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచారి, వందన పేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సభ్యులు మహేందర్ రెడ్డి,సభ్యులు,మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆరోగ్య అవగాహన సదస్సు

**వరంగల్ సిటీ, మే 31(ప్రజాజ్యోతి):**
ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో శనివారం ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పల్మోనాలజీ నిపుణులు డా. పూర్ణచంద్ పాల్గొని మాట్లాడుతూ, పొగాకు, గుట్కా వంటి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలను పూర్తిగా దూరం పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఊపిరితిత్తుల ఆరోగ్యం మన ఆరోగ్యానికి ముఖ్యమైన భాగమని, వాటి సంరక్షణకు అవగాహన అవసరమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయమూర్తి నిర్మలా గీతంబ మాట్లాడుతూ ప్రజలంతా పొగాకును మానుకుని ఆరోగ్యవంతమైన జీవన శైలిని అవలంబించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం కూడా మనకు బాధ్యత




వహించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మెడికవర్ హాస్పిటల్ తరపున ఉచిత ఓపీ కూపన్లు అందజేశారు. ఈ కూపన్లతో మెడికవర్ హాస్పిటల్ ను సందర్శించి ఉచితంగా వైద్యులను సంప్రదించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

# మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**భీమదేవరపల్లి మే 31 ప్రజా జ్యోతి...**
పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి మండలఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలకడానికి ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి మండల్ నుంచి భారీగా తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు. మండల%శీ% లోని ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 27న భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకొని వరంగల్ రైల్వే స్టేషన్ వస్తున్నటువంటి క్రమంలో ఘన స్వాగతం పలికి తరువాత కాళోజి కళాక్షేత్రం లో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ , అనుబంధ సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కి పూలమాల వేసి వరంగల్ కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ , తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కందే సుధాకర్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసి మాదిగ పిల్లల ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగింది అయినా మందకృష్ణ మాదిగ వెనుతిరగకుండా ఎన్నో ఉద్యమాలు చేసిన సందర్భంలో మందకృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగింది .అందులో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ శనివారం వరంగల్ రైల్వే స్టేషన్ కు వచ్చిన సందర్భంలో ఘనసాగతం తెలుపడానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘ నాయకులు .ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, అంబేద్కర్ సంగంమండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ ,మాడుగుల పోచయ్య ,గొర్రె సదానందం, మాడుగుల తిరుపతి, దాట్ల రాజు ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిలపాక స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు కోమ్ముల నగేష్, మల్లంపల్లి మాజీ ఎంపీటీసీ రమేష్, సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు యాకుబ్ ను పరామర్శించిన శ్రీనివాస్, ఏ 7రీపోటర్


**చెన్నారావుపేట మే31( ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం



పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోతు యాకుబ్, తెలంగాణ సమాజం తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కీ నర్సంపేట ఏరియా సివిల్ హాస్పిటల్ లో, చేతికి కంతి లాగా ఏర్పడగా, సర్జరీ అయినందున, తోటి జర్నలిస్టు మిత్రులు జన్ను శ్రీనివాస్ ఏ 7 ఉమ్మడి వరంగల్ జిల్లా రిపోర్టర్ యాకుబ్ ను వారి స్వగృహంలో పరామర్శించారు భగవంతుడు మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు జర్నలిస్టు మిత్రుడు యాకుబ్ కి మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

# జూన్ 6నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 31, ప్రజా జ్యోతిః** జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక, పొజిషన్ సర్టిఫికెట్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కె ఇళ్ళు, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు . జూన్ 9 నాటికి 100% నిర్మాణ పనులు ప్రారంభించా లన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6 తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలు సమన్వయంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే తన రాజకీయ జీవితం సంజీవ్ నాయక్...!

**- ప్రజా సమస్యలపై తలుపు తడితే నేనున్నా...!**

**- మాట ఇస్తే...పని అయ్యేదాకా...వారి వెంటే.. - ఆ నాయకుడే...! సంజీవ్ నాయక్.**

**బయ్యారం మే 31. ప్రజా జ్యోతిః**
నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవకే తన రాజకీయ జీవితం అంకితం చేసే బిఆర్ఎస్ నాయకుడు సంజీవ్ నాయక్.మాట తప్పని ప్రజా నాయకుడు...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం,ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు ఆయన. అందరినీ కలుపుకుపోయిన..అందరితో కలిసిపోయిన నాయకుడు.సంజీవ్ నాయక్ రాజకీయ జీవితం 2006 లో సర్పంచ్ గా ఎన్నికవడంతో మొదలైంది.2019 టిఆర్ఎస్ పార్టీ తరపున జెడ్పిటీసి గా చివ్వేంలా మండలం నుండి ఎన్నికయ్యారు,2013 సంవత్సరంలో తెలంగాణ ట్రైబుల్ టీచర్ ఫెడరేషన్ ను స్థాపించారు.ఎల్ఎచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా 2010 నుండి2014 వరకు పని చేశారు.తెలంగాణ ఉద్యమంలో స్వామి గౌడ్, కోదండరాం వంటి ఉద్యమ నాయకులతో పనిచేశారు.ఆ తర్వాత తెలంగాణలో గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం కోసం విశేష కృషి చేశారు.సంజీవ్ నాయక్ పోరాట ఫలితంగా గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు అయ్యాయి. జీ ఓ నెంబర్ 33 ద్వారా గిరిజన సహోదరులకు 10 శాతం రిజర్వేషన్ కోసం కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రకటన చేపించారు.తెలంగాణలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చెయ్యడం కోసం కృషి చేసి సాధించారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా జరిపేందుకు సంజీవ్ నాయక్ కృషి చేశారు.ఇలా ఎన్నో అభివృద్ధి




కార్యక్రమాలు మాజీ ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్ రావు సహాయ సహకారాలతో సాధించారు.ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పాత నల్గొండ జిల్లాలో ముందు వరుసలో నిలబడి ఉద్యమించారు.ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన ఆయన తన పనితీరుతో సీఎం కేసీఆర్ ప్రశంసలు అందుకున్నారు.ఆయన నడక మంచి వైపు%ొ%ఆయన ఓర్పు మార్పు వైపు%ొ%ఆయన తపన ప్రజల కోసం. నీతి-నిజాయితీ ఆయన బలం. మంచితనం, మానవత్వం ఆయన బలగం. ఇచ్చిన మాట కోసం మాట తప్పని నాయకుడు.. పేద ప్రజల గుండె చప్పుడు..న్యాయం కోసం, నిజం కోసం, మంచి కోసం జీవితమంతా నిక్కచ్చి పోరాడే నాయకుడు.రాజకీయాల్లో చురుకుగా ఉంటు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండేవారు.తన చివరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసమే కృషి చేసే నాయకుడు సంజీవ్ నాయక్.

## యునాని వైద్యుడు శంకర్, ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమం





**బయ్యారం,,మే 31. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి జూన్ 21న ప్రపంచ ఆరోగ్య యోగా డే సందర్భంగా యునాని వైద్యుడు శంకర్ ఆధ్వర్యంలో యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ పావని మాట్లాడుతూప్రపంచంలో యోగా వల్ల అనేక ఉపయోగాలుఉన్నాయని, దీనివల్ల శరీరం ఆరోగ్యంగా మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారికి వీలైన సమయంలో యోగా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,యునాని సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పొట్లపల్లి వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరం

**-స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనయం-రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి**



**రఘునాథపల్లి, మే 31( ప్రజాజ్యోతి)ః**
మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి మేము సైతం అంటూ ప్రజల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సేవ సంస్థలు అభినందనీయమని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పొట్లపల్లి కమల మనోహర్ రావు ఫౌండేషన్ అశ్వరావు పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరిఫైర్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.బస్టాండ్ సమీపంలో ప్రయాణికులకు ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం చాలా సంతోషకరమని అన్నారు. పల్లె పల్లెల్లో అనేక సేవా కార్యక్రమం చేపట్టి ముందుకు వస్తున్న వారి సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ యజమాని పొట్లపల్లి కళాధర్ రావు, జనగామ డిపో మేనేజర్. స్వాతి,కుర్ర సురేందర్ గౌడ్,సంస్థ ప్రతినిధి రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కావటి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడికి 10 వేల ఆర్థిక సహాయం అందజేత..!

**కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..!**



**కమలాపూర్ మే 31 ప్రజా జ్యోతి న్యూస్ః**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పోలోజు భాస్కర్ కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. భాస్కర్ కు అనారోగ్యంతో నోటి ఆపరేషన్ జరుగగా %బూజ% 1994-1995 బ్యాచ్ విద్యార్థులు ఔదార్యం చాటారు.రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. భాస్కర్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు.పుల్ల శోభన్,గుండరాంబాబు,రవి,కృష్ణంరాజు,శివ,వేనిశెట్టిపున్నం,లక్ష్మణ్,శంకర్ ,కృష్ణారెడ్డి,రాజేష్,కిషన్ రెడ్డి ఉన్నారు.

## జూన్ 03 నుండి 20 వరకు
## మండలంలో భూ భారతి పై రెవెన్యూ సదస్సులు

**జనగామ (కొడకండ్ల) : మే 31 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ భూభారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) 2025 చట్టం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 03 నుండి 20 వరకు కొడకండ్ల మండలంలో రెవిన్యూ అధికారులచే రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కొడకండ్ల తహసిల్దార్ కోలా చంద్రమోహన్ శనివారం తెలిపారు. జూన్ 3 వ తేదిన రేగుల, 04 న రంగాపురం, 05న నర్సింగాపురం, 06న ఏడునూతుల, 09న పాకాల, 10 న రామవరం, 11న మొండ్రాయి, 12న లక్ష్మక్కపల్లి, 13 వ తేదీన కొడకండ్ల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ కోలా చంద్రమోహన్ తెలిపారు. అధికారుల బృందం రైతుల నుండి వినతులు స్వీకరించి, పరిశీలించి, అంశాల వారీగా నిబంధనలకు అనుగుణంగా పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు.

## జిల్లా అదనపు ఎస్పీగా ఏ. నరేష్ కుమార్ భాధ్యతలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 31 (ప్రజాజ్యోతి)ః**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా ఏ. నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్,రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై వచ్చారు. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ, ప్రజల రక్షణ కోసం సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్

**టేకుమట్ల మే 31 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన అమరుడు గాదర్ల నవీన్,అన్న గాదర్ల కొమురయ్య శనివారం గుండెపోటుతో చనిపోయినారు.విషయం తెలుసుకొని వారి స్వగ్రామం కు వచ్చి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్. వారివెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి బండి రవి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం,స్వామి రావు,కమ్రోద్దిన్,బొడ్డు తిరుపతి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మదర్సా విద్యార్థులకు యూనిఫారం డ్రెస్ లు ఉచితంగా అందించిన కేకే బ్రదర్స్

**మరిపెడ,మే31(ప్రజాజ్యోతి):**
మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఉన్న మదర్సా అరబియా ఇస్దదుల్ ఉలూమ్ బాలుర మదర్స లో శనివారం నన్నేసాబ్ గౌసియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేకే బ్రదర్స్ సుమారు 60 మంది విద్యార్థులకు మదర్స యూనిఫారంలు అందించారు.ఈ సందర్భంగా మదర్సా ప్రిన్సిపాల్ బది ఉజ్జిమా మాట్లాడుతూ.. మా మదర్సా పిల్లలకు స్కూల్ యూనిఫారం స్కూల్ డ్రెస్సులు అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు.నన్నేసాబ్ గౌసియా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఖలీల్ సాబ్ మాట్లాడుతూ ఈ మదర్సాలో పేద,బీద, అనాథ పిల్లలు ఉర్దూ తో పాటు ఇంగ్లీష్, తెలుగు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మా చారిటబుల్ ట్రస్ట్ తరఫున స్కూల్ యూనిఫామ్ అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్చుకోవాలని నిర్వాహకులు విద్యార్థులకు ఏమి అవసరం ఉందో అర్థం చేసుకొని,వారికి



సమకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేకే బ్రదర్స్, రజబ్ అలీ,జహంగీర్ సాబ్, అఫ్జల్ సాబ్,యాకుబ్ జానీ , సయ్యద్ సర్వర్ యాకూబ్ పాషా,సయ్యద్ లతీఫ్, అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు నియంత్రణలో యువత ప్రత్యేక పాత్ర పోషించాలి

**వరంగల్ ఎల్బి కళాశాలలో ఘనంగా యాంటీ టొబాకో దినోత్సవ వేడుకలు**






**వరంగల్ బ్యూరో, మే 31 (ప్రజాజ్యోతి)::**
పొగాకు నియంత్రణలో యువత ప్రత్యేక పాత్ర పోషించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. శనివారం స్థానిక లాల్ బహుదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో అంటి టొబాకో దినోత్సవాన్ని, పొగాకు నియంత్రణ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు మాట్లాడుతూ.. నేడు దేశంలో లక్షలాదిమంది ధూమపానం, పొగాకు, సిగరెట్, బీడీలు చుట్టలు, వాడిన వారు మరియు ఆ పొగను పీల్చినవారు క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తద్వారా లక్షల మంది చనిపోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయని పొగాకు నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే పొగాకు నియంత్రణ ప్రతిజ్ఞ మరియు కళాశాల నుండి ములుగు రోడ్డు కూడలి, కెఎంసి వరకు ర్యాలీ నిర్వహించినట్లు, ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పొగాకు వాడడం, సిగరెట్లు వాడడంవలన లక్షలాదిమంది క్యాన్సర్ బారిన పడి మృత్యువాత పడుతున్నట్లు దీన్ని నివారించడానికి ప్రజలను మరింత చైతన్య పరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం, భాగ్యలక్ష్మి, జూనియర్ అండర్ ఆఫీసర్, వెన్నెల, సాయి గణేష్, శివాని ఆర్ఏ, సాహిత్య, సోహెల్, హాస్య బేగం, రశ్మిత, మనుష్య, లోకేష్, శ్రీనివాస్ స్వామి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి ఎల్ పద్మ**



**భీమదేవరపల్లి మే 31 ప్రజా జ్యోతి...**
నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చర్యలు మండల వ్యవసాయ అధికారి ఎల్ పద్మ ,జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం రాజ్ కుమార్ సంతోష్ హెచ్చరించారు.. శనివారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు చేశారు ఈ సందర్భంగా దుకాణంలోని లైసెన్సు విత్తనాలు ఎరువుల స్టాక్ తో పాటు రైతులకు విక్రయిస్తున్న తీరు రికార్డుల నిర్వహణ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు లూసుగా వ్యాపారం చేయకూడదని సూచించారు. రైతు వారిగా విక్రయాల వివరాలతో కూడిన రిజిస్టర్లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. రైతులు డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లు రసీదులను జాగ్రత్తగా పంట పూర్తయ్యేదాకా భద్రపరుచుకోవాలని బిల్లు రసీదులు మీద షాపు యజమాని, రైతు సంతకం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందుతారని తెలిపారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**- మరిపెడ ఎస్సై సంతోష్**

**- వ్యవసాయ అధికారి వీరా సింగ్**



**మరిపెడ,మే31(ప్రజాజ్యోతి):**
నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు.రైతుల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఫర్టిలైజర్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మరిపెడ ఎస్సై సంతోష్ కుమార్,మరిపెడ వ్యవసాయ అధికారి వీరా సింగ్ అన్నారు.మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఉన్న ఫెర్టిలైజర్ షాపులను వారు శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు తీసుకునే ముందు ఫర్టిలైజర్ వ్యాపారుల వద్ద ఎమ్మార్పీ ధరల పట్టిక చూసి తీసుకోవాలని సూచించారు. ప్రతి షాపు నుంచి కచ్చితంగా రసీదులు తీసుకోవాలని సూచించారు.ఫర్టిలైజర్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు వానాకాలం సీజన్లో రైతులకు అందించాలని,కాలం చెల్లిన విత్తనాలు అందించి రైతులను మోసం చేసే ఫర్టిలైజర్ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. ప్రతి ఫర్టిలైజర్ దుకాణంలో ధరల పట్టిక ఉండాలని,స్టాక్ రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని,ఎరువులు,విత్తనాలు బ్లాక్ మార్కెటుకు తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని తెలిపారు.

## మూడు నెలల రేషన్ ఒక నెలలోనే రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 31 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం రేషన్ కార్డుల లబ్ధిదారులకు మూడు నెలల గ్రాసాన్ని జూన్ మాసం లోనే అందించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి తెలిపారు. జిల్లాలో జూన్, జూలై మాసంల తో పాటు ఆగస్టు మాసం సన్న బియ్యం రేషన్ అందిస్తున్నందున రేషన్ కార్డు లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత లబ్ధిదారులు జూన్ నెల 01వ తేదీ నుండి 30వ తేదీ లోపు సంబంధిత రెషన్ షాపుల ద్వారా పొందాల్సిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారిణి తెలియజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ కవాతు

**ఏసిపి సతీష్ బాబు**



**పరకాల, మే 31, ప్రజా జ్యోతి:**శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఈ మేరకు పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పరకాల మండల కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి,ఇన్స్పెక్టర్లు క్రాంతి కుమార్, సంతోష్, రంజిత్ తో పాటు ఎస్. ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుని మృతిశోకసంద్రంలో కుటుంబ సభ్యులు

## గణపురం మండల కేంద్రంలో విషాదం



**గణపురం ప్రజాజ్యోతి మే 31:**
గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి వెంకటేష్ (29) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత రెండు రోజులుగా ఒంట్లో నలతగా ఉండడంతో శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి చికిత్స నిమిత్తమై వెళ్లాడు. చికిత్స అనంతరం ఆసుపత్రి బయటకు వస్తున్న క్రమంలో వెంకటేష్ కళ్ళు తిరిగి కింద పడిపోవడంతో వెంటనే తిరిగి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మూడు నెలల క్రితం వెంకటేష్ నానమ్మ కూడ మృతి చెందింది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వెంకటేష్ కూడా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. వెంకటేష్ మృతి విషయం తెలుసుకున్న బంధువులు స్నేహితులు భారీగా తరలివచ్చారు. అంబులెన్స్ లో వెంకటేష్ మృతదేహాన్ని తీసుకువస్తున్న క్రమంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటేష్ మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. పలువురు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## -రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి-గణపురం ఎస్ఐ అశోక్, వ్యవసాయ అధికారి ఐలయ్య

**గణపురం,ప్రజాజ్యోతి మే 31:**
రిరైతులకు నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మండల వ్యవసాయ అధికారి ఐలయ్య లు హెచ్చరించారు. శనివారం గణపురం మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దుకాణాల్లో పత్తి విత్తనాల నిల్వలు, విత్తన కంపెనీలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లూజ్, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కేసు లు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు రైతులకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు ఇవ్వాలని సూచించారు.బిజీ 3 విత్తనాలు, లూజ్ పత్తి విత్తనాలు విక్రయించొద్దని ఎవ్వరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి ఎమ్మెల్యే



**గణపురం ప్రజా జ్యోతి మే 31:**
భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన అడ్డూరి కిషన్ రావు కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం వారి ఇంటికి వెళ్లి ఓదార్చిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గ డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, అనంతరం కిషన్ రావు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మంద కృష్ణకు స్వాగతం పలికిన సోద




**హనుమకొండ జిల్లా ప్రతినిధిమే 31, ప్రజా జ్యోతి:**
పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శనివారం రోజు వరంగల్ పట్టణానికి విచ్చేయగా స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆల్ ఇండియా వాల్మీకి యూత్ అధ్యక్షుడు సోద రామకృష్ణ. ఈ సందర్భంగా సోద రామకృష్ణ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ కోసం అహర్నిశలు కష్టపడి సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మందకృష్ణ మాదిగ అని పేర్కొన్నారు. ఆయనకు పద్మశ్రీ రావడం చాలా సంతోషమని రాబోయే రోజుల్లో ఇలాంటి ఎన్నో అవార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెండ్యాల సుమన్, కోడపాక భాస్కర్,జిల్లా సీనియర్ నాయకులు అరెపల్లి పవన్, 53 వ డివిజన్ సీనియర్ నాయకులు అలువల ఎల్లేశ్ మాదిగ, వినోద్ మాదిగ, పరకాల మాజీ కార్పొరేటర్ ఏకు రాజు, బొచ్చు జెమిని , విష్ణు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు

## ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు




**ఆత్మకూరు, మే 31 (ప్రజాజ్యోతి)::**
నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆత్మకూరు పోలీసులు హెచ్చరించారు. శనివారం సీఐ సంతోష్, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైజ్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సి ఏ సంతోష్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన అమ్మాలని ఫర్టిలైజర్ షాపు యజమానులకు సూచించారు అగ్ని విత్తనాలు అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ మేరకు మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన సంస్థలకు సంబంధించిన విత్తనాలు మాత్రమే అమ్మాలని షాపు యజమానులకు సూచించారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూచించారు. ఈ మేరకు షాప్ లోనే బిల్ బుక్స్ ఇతర సేల్స్ సంబంధించిన అమ్మకాలకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు పరిశీలించారు. ఫర్టిలైజర్ షాపుల యూనియన్ సభ్యులు రైతుల పక్షాన ఉండాలని నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించే కంపెనీలను తిరస్కరించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ సభాపతి



**శాయంపేట మే 31 ప్రజా జ్యోతి:**
తెలంగాణ మాజీ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మండల కేంద్రానికి చెందిన ఓ చిన్నారిని ఆశీర్వదించారు. మే రగుత్తి సరిత రాజేష్ కూతురైన జాహ్నవి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుడు పొడిశెట్టి గణేష్ తల్లి సంవత్సరీకము శుక్రవారం జరుపగా ఆ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ రమేష్, నాయకులు మహేందర్ రెడ్డి రాకేష్, శ్రీను, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ పర్సిడెంట్ గా పెరుక మనోహర్



**గణపురం ప్రజాజ్యోతి మే 31:** గణపురం మండలంలోని చెల్పూర్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ పర్సిడెంట్ గా పెరుక మనోహర్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాయకులు కావటి, రవీందర్, సూరినేని, సంపత్ రావు, మలహార్ రావు, పిన్నింటి, మాధవ రావు, భైరగోని, తిరుపతి గౌడ్, జెట్టి, కనకరాజు, తీగల, శ్రీకాంత్, ధారకొండ శంకర్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. నాపై నమ్మకం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన పెద్దలకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.